క్లుప్తంగా

ఉత్తీర్ణతే ధ్యేయంగా పరీక్షలు వ్రాయాలి

పులివెందుల రూరల్ : ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఉత్తీర్ణతే ధ్యేయంగా పరీక్షలు వ్రాయాలని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. రెండు రోజులనుంచి సింహాద్రిపురం మండలంలోని పాఠశాల విద్యార్థులతో జేఎన్టీయూ కళాశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. పరీక్ష అంటే భయం పోగొట్టడానికి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. సింహాద్రిపురం ఎంఈఓ శారద, ఇన్‌చార్జి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి పరీక్షలు

తొండూరు : మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ఉషారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు ఈనెల 10వ తేదీన వ్రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 5వ తరగతి విద్యార్థినులకు, జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థినులకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, గుర్తింపు పత్రము, ఒక బ్లాక్ లేదా బ్లూ పెన్ను తీసుకుని ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్‌లో ఏవైనా తప్పులున్నచో సంబంధిత హెచ్ఎంతో స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు ఒరిజినల్ తీసుకుని రావాలన్నారు. వివరాలకు 9704550129 నెంబరును సంప్రదించాలన్నారు.

నేడు ఆర్టీసీ బస్టాండు ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఆర్టీసీ బస్టాండు

కమలాపురం : పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండును శనివారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే క్రాస్ రోడ్డు సమీపంలో నిర్మించిన ఆర్చి, డివైడర్, సీసీ రోడ్డును కూడా ఎమ్మెల్యే, ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ ప్రారంభిస్తారని మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు తెలిపారు.

అనాథవృద్ధుడికి అంత్యక్రియలు

కమలాపురం : పట్టణం వికలాంగుల కాలనీకి చెందిన అనాథ వృద్ధ శవానికి అభి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. వికలాంగుల కాలనీకి చెందిన మధురు మణిరావు అనే వృద్ధుడు ఎవరూ లేక అనాథ ఉండి తిండికి సైతం ఇబ్బంది పడుతూ ఉంటే ఇటీవల అభి ట్రస్ట్ చైర్మన్ విజయ్‌బాబు ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి సహకారంతో తిప్పలూరులోని వృద్ధాశ్రమానికి తరలించారు. అక్కడే గురువారం రాత్రి వృద్ధుడు మృతి చెందాడు. అనాథ వృద్ధుడి శవానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి



రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్‌కుమార్

పులివెందుల : ఆంధ్రప్రదేశ్ పత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పులివెందులలోని కడప రోడ్డులో ఉన్న ఎస్ఎస్‌బీ కల్యాణ మండపంలో నిర్వహించే పత్ర సంక్షేమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పత్ర కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపోతుల హనుమంతరాయుడు, గౌరవ అధ్యక్షుడు ఆంజనేయులు, వేముల ఎంపీపీ చల్లా వెంకటనారాయణలు హాజరవుతారన్నారు.

నేత్రదానం



కార్నియాలను సేకరిస్తున్న సేవా సమితి సభ్యులు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని ఎర్రిపల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు సిగిరిరెడ్డి సూర్యనారాయణరెడ్డి (64) శుక్రవారం మృతి చెందాడు. ఆయన భార్య సుశీల, కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో ఆయన గ్రామానికి చేరుకుని కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు తెలిపారు.

ఓం నమఃశివాయ.. శంభోశంకర

శివనామ స్మరణలతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు



పొలతలలో కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

పులివెందుల టౌన్ : మహా శివరాత్రి పండుగ సందర్భంగా శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని శ్రీమిట్టమల్లేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రధాన అర్చకులు శివమనోహర్ అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి ఏర్పాటు చేయించారు. మిట్టమల్లేశ్వరస్వామిని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిషోర్‌లు దర్శించుకున్నారు. అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్ ఆధ్వర్యంలో నగరేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వరాలయం (బసవన్నకట్ట)లో స్వామివారికి ఆలయ అర్చకులు భీమలింగమూర్తి విశేష పూజలు చేశారు. వీరభద్రస్వామి ఆలయంలో వీరభద్రుడికి ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు.

పులివెందుల రూరల్ : మండలంలోని మోట్నూతలపల్లి సమీపంలో వెలసిన గోనగవేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకులు పుష్పగిరి ఓబులరెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కదిరిరోడ్డులోని కనంపల్లె సమీపంలోని నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం, కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మల్లికార్జునపురం గుండాలయకోన, పంచలింగాల కోనలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మోట్నూతలపల్లిలో బండలాగుడు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

మారుమోగిన పొలతల క్షేత్రం

పెండ్లిమర్రి : శంభో శంకర... హర హర మహదేవ.. అంటు పోలతల క్షేత్రం శివ నామసర్మణతో శుక్రవారం మారుమోగింది. మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా నలుమూల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చి మల్లేశ్వరస్వామి, పార్వతిదేవి, అక్కదేవతలు, పులిబండెన్న స్వాముల వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, ఈఓ శ్రీనువాసులుల ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. మల్లేశ్వరస్వామిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ ఏ.మల్లికార్జునరెడ్డి, జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, ఆర్డీఓ మధుసూదన్, , ఉత్సవాల ప్రత్యేక అధికారి విశ్వనాథ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని మొగమూరు, పావణి, పాపాఘ్ని నదుల కలయిక ప్రాంతంలో వెలసిన సంగమేశ్వరాలయం శివనామ స్మరణతో మారుమోగింది. ఆలయ చైర్మన్ నర్రెడ్డి శివాంజనేయరెడ్డి, ఆలయ ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు. మునెయ్య బృందం చెక్కభజన, అనిమెల గ్రామస్తుల కోలాటం భక్తులను ఆకట్టుకొంది. ఎస్ఐ వెంకటరెడ్డి బందోబస్తు నిర్వహించారు. డ్వామా పీడీ యదుభూషన్‌రెడ్డి, కాంట్రాక్టర్ శివప్రకాష్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ రోజారమణి, ఆర్డీఓ ధర్మచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ప్రతినిధి వర్దిరెడ్డి గోపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డితో ఆలయ అర్చకుడు సుబ్రమణ్య శర్మ పూజలు జరిపించారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలో వెలసిన శ్రీ పాతాళ సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మధు సూధన శర్మ, సాయినిఖిల్ శర్మల నేతృత్వంలో స్వా మి వారిని ప్రత్యేక కవచంతో అలంకరించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. మండలంలోని తదితర గ్రామాలలో భక్తులు ఆలయాలకు చేరుకుని పార్వతి పరమేశ్వరులను దర్శించుకున్నా రు. నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేశారు. టి.చదిపిరాళ్లలో వెలసిన అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని బుగ్గమల్లేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి మల్లేశ్వరస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

వేములలో..

వేముల : నల్లచెరువుపల్లె గ్రామ సమీపంలో వెలసిన మోపూరి భైరవేశ్వరస్వామి ఆలయం, వేములలోని శ్రీమంజునాథేశ్వరస్వామి ఆలయం, భూమయ్యగారిపల్లెలోని నాగ లింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. శ్రీమంజునాథేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని భానుకోట శైవక్షేత్రంతో పాటు గురిజాల అవధూత అప్పస్వామి ఆలయంలో వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో శివనామస్మరణతో మారుమ్రోగాయి. భానుకోట శైవక్షేత్రంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ప్రాకారోత్సవం అనంతరం స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామి వారిని పులివెందుల ఆర్డీఓ వెంటేశ్వర్లు, తహసీల్దార్ భీమేశ్వరరావులు దర్శించుకున్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని పార్నపల్లి, అంబకపల్లె, లింగాల, బోనాల, దొండ్లవాగు, అక్కులుగారిపల్లె, ఇప్పట్ల, మురారిచింతల, వెలిదండ్ల, కర్నపాపయ్యపల్లె, కోమన్నూతల, ఎగువపల్లె తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాలకు భక్తులు తరలివెళ్లి దర్శించుకున్నారు. ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అంబకపల్లెలోని సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి కుమారుడు రోహన్‌రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండల వ్యాప్తంగా శివాలయాలలో శివనామస్మరణం మారుమోగింది. పట్టణంలోని మహేశ్వరనగర్ కాలనీలోని ఉమమహేశ్వరిస్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. సాయంత్రం శివపార్వతుల గ్రామోత్సవం జరిగింది. పెద్దనపాడు, దొండపాడు రస్తాలలోని శివాలయంలో కూడా వేడుకలు జరిగాయి.

ముద్దనూరులో..

ముద్దనూరు : బొందలకుంట గ్రామంలోని పురాతన శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ముద్దనూరు, యామవరం, మంగపట్నం గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు దర్శించుకున్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున ఉన్న దుర్గాదేవి గవి మల్లేశ్వరస్వామి ఊరేగింపు వైభవంగా జరిగింది. శైవక్షేత్రాలలో భక్తులతో పోటెత్తారు. పాతపేటలోని భవాని నీలకంఠేశ్వరస్వామి ఆలయం, దుర్గా గవి మల్లేశ్వర స్వామి ఆలయాల్లో అర్చకులు శంకరమంచి ప్రసాద్‌శర్మ, సుధాకర్‌శర్మల నేతృత్వంలో పూజలు నిర్వహించారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : మండలంలోని పెద్దపసుపుల, పెద్దముడియం, నెమళ్లదిన్నె, సుద్ధపల్లె, పాలూరు, గుండ్లకుంట, కొండసుంకేసుల, భీమగుండం, పాలూరు గ్రామాలలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దపసుపుల గ్రామంలో మాధవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివరాత్రి రోజున ఆనవాయితీ ప్రకారం తేరుగుడి నుండి రథాన్ని బయటకు లాగి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలోని బలిసింగాయపల్లి కైలాసగిరి కోనలో వెలసిన సిద్ధలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించి గెలుపొందిన వారికి రూ.55 వేలు అందించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్రప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెన్నానది ఒడ్డు న వెలసిన శ్రీ దాక్షాయిని సమేత మల్లేశ్వరస్వామి, నాగేశ్వరస్వామి, శివాలపల్లిలోని కాశీ విశ్వేశ్వరాలయం, ఉప్పరపల్లిలోని మల్లేశ్వర స్వామి ఆలయం, రామనపల్లి శివాలయం, వివిధ ఆలయాలలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పుష్పగిరిలో...

వల్లూరు : పుష్పగిరిలోని శివాలయాలలో, కొండపైన సంతాన మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాక్షి మల్లేశ్వరుడు, వైద్యనాథేశ్వరులకు ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కామాక్షీ దేవి అమ్మవారికి, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు చేశారు. త్రికుటేశ్వర స్వామి, భీమలింగేశ్వరస్వామి ఆలయాల్లోని మూల విరాట్‌లకు, పలు గ్రామాలలోని శివాలయాల్లో శివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక శ్రీలక్ష్మీ వేంకటేశ్వర, శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. మహదేవపల్లె శివాలయంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, సురభి గ్రామం బండ్లయ్యగారిపల్లె సిద్ధేశ్వరాలయంలో అల్లపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి, శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్‌కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. రాచరాయస్వామి ఆలయాల ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు నిర్వహించారు.



పుష్పగిరిలో ప్రత్యేక అలంకరణలో శ్రీ సంతాన మల్లేశ్వరస్వామి



పులివెందులలో శ్రీమిట్టమల్లేశ్వరుడికి అభిషేకాలు చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



ఎర్రగుంట్లలో గ్రామోత్సవంలో అలంరించిన కోలాట ప్రదర్శనలు



చెన్నూరులో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి



కమలాపురం శివాలయంలో కవచ అలంకరణలో పరమ శివుడు



చక్రాయపేటలో బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్ కొండారెడ్డి



లింగాల : పార్నపల్లిలో కోనమల్లేశ్వరస్వామి



సింహాద్రిపురంలో పోటెత్తిన భక్తులు

సంక్షేమ సారథికి మరో అవకాశం కల్పించండి



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : సంక్షేమ సారథి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు మరోసారి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి కోరారు. శుక్రవారం మైలవరం మండలం వేపరాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేద, మధ్య తరగతి ప్రజలకు వంద శాతం పథకాలు అమలు చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను మంజూర్ చేశారన్నారు. ఇటువంటి నాయకుడిని ప్రజలు ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాబోవు రోజుల్లో తమ కుటుంబాలు బాగా పడుతాయన్నారు. చేనేతలకు జగనన్న ప్రభుత్వంలో న్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు వచ్చె ఎన్నికల్లో ప్రజలకు మోసపు మాటలు చెప్పి అధికారంలోకి రావాలని కుట్రలు పడుతున్నాడన్నారు. ప్రజలు మేలు చేసిన వారిని మరవకుండా వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అలిశెట్టి కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు చిమ్మనీ కుమార్, గుద్దేటి నాగేంద్ర, శ్రీనివాసులురెడ్డి, రమణ, గోపాల్‌రెడ్డి, విష్ణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నూతన విద్యావిధానంపై అవగాహన సదస్సు

పులివెందుల : నూతన విద్యావిధానంపై ఆదివారం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఏపీవైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కడప నగర శివార్లలోని మేడా కన్వెన్షన్ సెంటర్‌లో పశ్చిమ రాయలసీమ టీచర్స్ ఎంఎల్‌సీ రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపన్యాసకులు జె.ఎస్.పరంజ్యోతి, అచలానంద మహారాజ్, విశిష్ట అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పన, ఎంవి రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, సచివాలయ సంఘ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ సదస్సుల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

చెన్నూరు : మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఎంఈఓ-2 సునీత తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ-2 సునీత మాట్లాడారు. ఏ కుటుంబంలోనైనా మహిళ లేకుంటే ఆ కుటుంబ పురోగతి సాధించలేదన్నారు. ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ, నేటికీ మహిళల అక్షరాస్యత తక్కువగా ఉందని, అక్షరాస్యత సాధించే దిశగా వారిని ప్రోత్సహించాలన్నారు. మహిళా ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సత్కరించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని ఎంఈఓ చంద్రశేఖర్‌రావు తెలిపారు. శుక్రవారం మహిళ దినోత్సవం సందర్భంగా ఎస్టీయూ రీజనల్ కార్యాలయంలో గురుకుమార్ అధ్యక్షతన మహిళలకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను చదివించుకుంటే ఆ కుటుంబం బాగుపడుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయునులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చౌడయ్య, పరయేశ్వరయ్య, శివశంకర ప్రసాద్, రంగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్బు అధ్యక్షుడు కె.వి.మురళీధర్‌రెడ్డి మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలో వివిధ రంగాలల్లో ప్రతిభ చూపిన మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏక్సైజ్ సీఐ లత, రోటరీ క్లబ్బు మాజీ అధ్యక్షుడు కుండా భాస్కర్, పాలనాగేశ్వరరెడ్డి, ఎంఎల్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : ప్రతి మహిళ తమ హక్కులను సాధించుకోవడానికి సంఘటితంగా పోరాడేందుకు ముందుకు రావాలని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు మాలేపాటి లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో కమలాపురం గ్రేటర్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ చలివేంద్రం ప్రారంభం

చక్రాయపేట : స్థానిక బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఎంపీటీసీ సభ్యురాలు ఇందుకూరు లీలావతి ఆమె భర్త వైఎస్ఆర్‌సీపీ నేత శ్రీనివాసులు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చలివేంద్రాన్ని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచ్ హర్షాద్, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌసలాదం తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ మహిళకు సన్మానం



నూర్జహాన్‌ను సన్మానిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ

పులివెందుల : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భర్తలేని నూర్జహాన్ అనే మహిళను శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాసంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు సన్మానించారు. నూర్జహాన్ అనే పేద మహిళ ఇద్దరు ఆడపిల్లలను దత్తత తీసుకుని వారిద్దరిని చిన్నప్పటి నుంచి చదివించి, ఇద్దరికి పెళ్లి చేసి వారి జీవితాలలో వెలుగు నింపిన గొప్ప మనసున్న వ్యక్తి నూర్జహాన్ అన్నారు. అందువల్ల ఉత్తమ మహిళగా నూర్జహాన్‌ను సన్మానించామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడిరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



ఉత్తమ మహిళా అవార్డును అందుకుంటున్న కళావతి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించిన మహిళా అధికారులను మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించారు. పులివెందులలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతి గృహం సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కళావతి ఉత్తమ మహిళా వసతి గృహ సంక్షేమ అధికారిగా ఎంపిక చేయడంతో కడప జిల్లా కలెక్టర్ సభాభవనంలో కలెక్టర్, జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

వీరపునాయునిపల్లె : మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వరాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సీనియర్ క్యాటగిరికి చెందిన ఎద్దులచే నిర్వహించిన బండంలాగుల పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో 8 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి ఈపోటీలను ప్రారంబించారు.

పోటీలలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి నగదు బహుమతులను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మిగిలిన వారందరికి రూ.5 వేలు చొప్పున బహుమతులను ఆలయ చైర్మెన్ శివాంజనేయరెడ్డి అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం

లింగాల : పార్నపల్లి సమీపంలోని కోనమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద లింగాల పీహెచ్‌సీ సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భారీగా భక్తులు తరలివస్తుండటంతో ఎండలు మండుతున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశామని సీహెచ్‌ఓ శివరాం తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.